RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

దిన పత్రిక




ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 270
సోమవారం, సెప్టెంబర్ 14, 2026 , పేజీలు - 4 వెల : 2/-

## రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్



**హైదరాబాద్ :** వినాయక చవితి పర్వదినం సందర్భంగా తెల ంగాణ ప్రజలకు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆ ర్ఎస్ అధినేత కేసీఆర్ శు భాకాంక్షలు తెలిపా రు. విఘ్నాలు తొలగించి, విజయాలను అందిం చే దైవంగా, వినాయకుణ్ణి హిందూ సమాజం కొలుచుకుంటుందని అన్నారు.దైవ పూజలను, ధార్మిక క్రతువులు విఘ్నేశ్వరుని పూజతో ప్రారంభించడం ద్వారా హిందూ సంప్రదా యాల్లో గణనాయకునికి తొలి ప్రాధాన్యతని స్తామని కేసీఆర్ తెలిపారు. వాడ వాడలా మండ పాలు ఏర్పాటు చేసుకుని తొమ్మిది రోజుల పాటు గణేశ్ నవరాత్రులు జరుపుకుంటూ, పిల్లలు పెద్దలు అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయ కునికి పూజలు నిర్వహిస్తారని తెలిపారు.రసాయనాలతో వినాయకుడిని తయారు చేస్తే ఊరందరికీ నష్టం జరుగుతుందని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. మట్టి వినాయకుడికి పూజ చేస్తేనే ప్రకృతికి, దేవునికి ఆనందం.. ప్రజలకు ఆరోగ్యమని వ్యాఖ్యానించారు. ప్రతి ఊరికి మట్టి వినాయకుల విగ్రహాలను పెడతామని చెబితే పర్మినెంట్ షెడ్డును తాను తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేయిస్తానని మాటిచ్చారు. ఈ ప్రపంచంలో పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ సంస్కృతి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వ్యవసాయం తిరిగి గాడి నపడి, పంటలతో తెలంగాణ రైతు కుటుంబాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా దీవించాలని కోరుతూ, ఏకదంతున్ని కేసీఆర్ ప్రార్థించారు.

## రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు

# మిగులు బడ్జెట్ వచ్చింది


- హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు భూమిపూజ చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.
- ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తామన్నారు.



**హైదరాబాద్ :** ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారన్న సీఎం రేవంత్ రెడ్డి పేదరికం ఉన్నా ఆర్యవైశ్యులు కడుపులో దాచుకుంటారని స్పష్టం చేసారు. ఆయన ఇవాళ హైదరాబాద్? ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నముఖ్య మంత్రి ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తానని, వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.భవిష్యత్ ఉంటుందని రోశయ్య ఆనాడే సలహా ఇచ్చారు : ఆర్యవైశ్యులు ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రశంసించారు. ఆర్యవైశ్య సోదరులు పేదలకు ఉదారంగా అప్పు ఇస్తారని, తాను సుదీర్ఘ కాలం రాజకీయాల్లో రాణిస్తానని మాజీ సీఎం రోశయ్య గుర్తించారని పేర్కొన్నారు. అసెంబ్లీలో దూకుడుగా మాట్లాడుతుంటే ఆవేశం తగ్గించుకోవాలని చెప్పారని, ఆవేశానికి ఆలోచన తోడయితే భవిష్యత్ ఉంటుందని రోశయ్య సలహా ఇచ్చారని గుర్తు చేసుకున్నరు. రోశయ్య ఎవరినైనా విమర్శిస్తారు కానీ దూషించరని కొనియాడారు. రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఉండాలని నిర్ణయించామని, హైదరాబాద్‌తోనే తన అనుబంధం ముడిపడి ఉందని రోశయ్య చెప్పేవారని సీఎం వెల్లడించారు.ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం : ఆర్యవైశ్యులు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో గల్లాపెట్టె వ్యవహారం ఆర్యవైశ్యులకే ఇచ్చామని అన్నారు. ఆర్థికలావాదేవీల్లో సలహాల కోసం ఆర్యవైశ్యులనే అడుగుతారని, సీఎంలు ఎంతమంది మారినా ఆర్థికమంత్రిగా రోశయ్యనే ఉన్నారని, రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్ వచ్చిందని కొనియాడారు. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలమని సూచించారు. ఆర్యవైశ్యుల బిడ్డ గాంధీ అంటే ప్రపంచంలో తెలియనివారు లేరని, ఆంధ్ర రాష్ట్ర కోసం ప్రాణత్యాగం పొట్టి శ్రీరాములు ఆర్యవైశ్యుడేనని గుర్తు చేశారు"ఆర్యవైశ్యులు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారు. కాంగ్రెస్ హయాంలో గల్లాపెట్టె వ్యవహారం ఆర్యవైశ్యులకే ఇచ్చాం. ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తా. ఆర్యవైశ్యుల సమస్యలు నేను పరిష్కరిస్తాను. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం. ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారు. పేదరికం ఉన్నా ఆర్యవైశ్యులు కడుపులో దాచుకుంటారు. ఆర్యవైశ్యులు ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుస్తున్నారు" –

## ఇకపై ప్రకటనలు ఫైళ్లలో కాదు,

# ఫలితాల్లో చూపించాలి



**న్యూ ఢిల్లీ :** బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు రెండో రోజు ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ దేశాలు తీసుకున్న నిర్ణయాలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో కనిపించే ఫలితాలుగా మారాలని స్పష్టం చేశారు. దిల్లీలో ఆమోదించిన డిక్లరేషన్, బ్రిక్స్ దేశాల ఉమ్మడి లక్ష్యాలకు స్పష్టమైన దిశ చూపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.దిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు ముగింపు సమావేశంలో ఆదివారం మధ్యాహ్నం మోదీ మరోసారి మాట్లాడారు. రెండు రోజుల పాటు జరిగిన చర్చలు బ్రిక్స్‌పై తమ నమ్మకాన్ని మరింత పెంచాయని అన్నారు. బ్రిక్స్ కేవలం కొన్ని దేశాలు కలిసి పనిచేసే వేదిక మాత్రమే కాదని, ప్రపంచ సమ స్యలకు పరిష్కారాలు వెతికే వ్యవస్థగా మారు తోందని పేర్కొన్నారు. ఫలి తాలు కనిపించాలి!బ్రిక్స్ సద స్సులో తీసుకున్న నిర్ణయా లను ఇకపై కాలపరిమితితో అమలు చేయాల్సిన అవసరం ఉందని మోదీ స్పష్టం చేశారు. నిర్ణయాలు, ప్రకటనలు కేవలం ఫైళ్లలో ఉండిపోకూడదని, ప్రజలకు నేరుగా ఉపయోగపడేలా వాటిని అమలు చేయాలని అన్నారు. చివరి స్థాయిలోనూ ఫలితాలు కనిపించేలా కలిసి పనిచేయాలని బ్రిక్స్ దేశాలకు పిలుపునిచ్చారు. ప్రపంచం ఇప్పుడు బ్రిక్స్ నుంచి కేవలం ఆలోచనలు, హామీలను మాత్రమే ఆశించడం లేదని అన్నారు. స్పష్టమైన ఫలితాలను కోరుకుంటోం దని, బ్రిక్స్ మూడో దశాబ్దంలోకి అడుగుపె డుతున్న సమయంలో ఈ అంచనాలను అందుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.

## కేటీఆర్ పీఏ, పీఆర్వోకు


# పోలీసుల నోటీసులు



**హైదరాబాద్ :**
ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పీఏ మహేందర్‌రెడ్డి, పీఆర్వో మహేశ్‌కు సైఫాబాద్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ నెల 7న అసెంబ్లీ గేట్ నంబర్ 3 వద్ద జరిగిన ఘటనలకు సంబంధించి నమోదైన కేసులో భాగంగా రేపు ఉదయం 10 గంటలకు సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.ఈ నెల 7న అసెంబ్లీ గేట్ నంబర్ 3 వద్ద జరిగిన ఘటనలకు సంబంధించి మహేందర్‌రెడ్డి, మహేశ్‌పై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఇద్దరూ హైకోర్టును ఆశ్రయించారు. వారి పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అలాగే తదుపరి ఆదేశాలు వెలువడే వరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. అదే సమయంలో పోలీసుల విచారణకు సహకరించాలని హైకోర్టు సూచించింది.ఈ క్రమంలో కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు తాజాగా మహేందర్‌రెడ్డి, మహేశ్‌కు నోటీసులు జారీ చేశారు. రేపు ఉదయం 10 గంటలకు సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరై కేసు దర్యాప్తునకు సహకరించాలని పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. పండుగ రోజునే విచారణకు రావాలని నోటీసులు జారీ చేయడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## కోదాడలో కొలువుల జాతరకు రంగం సిద్ధం

# యువతకు భారీ అవకాశాలు



**కోదాడ, సెప్టెంబర్ 13:**
సమాజంలో ప్రస్తుతం అతి పెద్ద సమస్య నిరుద్యోగమేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కోదాడ పట్టణంలో ఈ నెల 19న నిర్వహించనున్న మెగా జాబ్ మేళా ఏర్పాట్లను అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ జాబ్ మేళాకు సుమారు 300 కంపెనీలు వచ్చే అవకాశం ఉందని.. దాదాపు 25 వేల ఉద్యోగ అవకాశాలు కల్పిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపా రు. నిరుద్యోగ యువతకు ఈ జాబ్ మేళా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గ్రామాల వారీగా విస్తృతంగా ప్రచారం నిర్వ హించి ప్రతి ఒక్కరికీ సమాచారం చేరేలా చూడాలని అధికారులను.. పార్టీ నాయకులను ఆదేశించారు. ఉద్యోగాల కోసం ఆసక్తి ఉన్న నిరుద్యోగులు వెబ్‌సైట్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వా మ్యంలో ప్రతి ఒక్కరికీ మాట్లాడే హక్కు ఉందని.. అయితే ప్రతిపక్షాలు నోరు జారకుం డా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో ప్రాజెక్టుల్లో తగినంత నీరు లేకపోవడంతో కొన్ని ప్రాంతాలకు నీటిని అందించలేకపోతున్నామని పేర్కొన్నారు. కోదాడలో జరగనున్న మెగా జాబ్ మేళాకు మంత్రి శ్రీధర్ బాబు, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో జాబ్ మేళాను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి సూచించారు.




## తెలంగాణలో లోక్ అదాలత్ సక్సెస్

### సైబర్ బాధితులకు రూ.42 కోట్ల వాపసు

తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించిన మూడో జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో 3,896 సైబర్ మోసాల కేసులతో సహా మొత్తం 1.51 లక్షలకు పైగా రాజీపడదగిన (కాంపౌండబుల్) క్రిమినల్ కేసులను పరిష్కరించినట్లు తెలంగాణ పోలీస్ శాఖ ఆదివారం వెల్లడించింది. ఈ సెటిల్‌మెంట్ల ద్వారా సైబర్ నేరాల బాధితులకు ఏకంగా రూ.42.29 కోట్లు తిరిగి అందజేయడం గమనార్హం.రాష్ట్రవ్యాప్తంగా కోర్టులలో కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు, కక్షిదారుల సమయం, డబ్బు ఆదా చేసే లక్ష్యంతో ఈ లోక్ అదాలత్ నిర్వహించారు. ఇరు పక్షాల మధ్య రాజీ, పరస్పర అంగీకారం ద్వారా వివిధ రకాల కేసులను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడింది. ఈ అవకాశాన్ని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని పోలీసులు ప్రోత్సహించారు. ఇందుకోసం పరిష్కారానికి అర్హత ఉన్న కేసులను గుర్తించి, ఇరువర్గాలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు.

# మట్టి వినాయకుడిని పూజించాలి



**సిద్దిపేట జిల్లా, సెప్టెంబర్ 13 :**
మట్టి వినాయకుడిని పూజించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. సిద్దిపేట శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో (ఆదివారం) అమర్నాథ్ అన్నదాత సేవా సమితి ఆధ్వర్యంలో మట్టి వినా యక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఏడాది 10 వేల మట్టి వినాయక విగ్ర హాలను పంపిణీ చేయడం.. మంచి కార్య క్రమమని అభినందించారు. ఆనాడు పార్వతీదేవి నలుగు మట్టితోనే వినాయకుడిని తయారుచేసిందని వెల్లడించారు.రసాయనాలతో వినాయకుడిని తయారు చేస్తే ఊరందరికీ నష్టం జరుగుతుందని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. మట్టి వినాయకుడికి పూజ చేస్తేనే ప్రకృతికి, దేవునికి ఆనందం.. ప్రజలకు ఆరోగ్యమని వ్యాఖ్యానించారు. ప్రతి ఊరికి మట్టి వినాయకుల విగ్రహాలను పెడతామని చెబితే పర్మినెంట్ షెడ్డును తాను తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేయిస్తానని మాటిచ్చారు. ఈ ప్రపంచంలో పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ సంస్కృతి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# శ్రీ షిర్డీ సాయి కాలనీలో ఘనంగా వినాయక మండపం ప్రారంభం

- సొంత నిధులతో నిర్మించిన మాజీ కౌన్సిలర్ బాలమణి-బాలరాజు
- దంపతులను కొనియాడిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**అమీన్‌పూర్, సెప్టెంబర్ 13: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటూ, కాలనీ అభివృద్ధికి పాటుపడే ప్రజాప్రతినిధులు సమాజానికి ఆదర్శమని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పరిధిలోని అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలోని శ్రీ షిర్డీ సాయి కాలనీలో మాజీ 10వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి బోయిని బాలమణి-బాలరాజ్ దంపతులు తమ సొంత నిధులతో నూతనంగా నిర్మించిన శ్రీ వినాయక మండపాన్ని (షెడ్డును) ఆదివారం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... కాలనీ వాసుల సౌకర్యార్థం, ఉత్సవాల నిర్వహణ కోసం బోయిని బాలమణి-బాలరాజు దంపతులు సొంత ఖర్చులతో శాశ్వత మండపం నిర్మించి ఇవ్వడం ఎంతో అభినంద నీయమన్నారు. పదవుల్లో ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజాసేవలో ఉంటూ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని వారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఎల్లవేళలా అండగా నిలుస్తున్నారు: కాలనీ వాసులు

అనంతరం శ్రీ షిర్డీ సాయి కాలనీ వాసులు మాట్లాడుతూ... మాజీ కౌన్సిలర్ బోయిని బాలమణి-బాలరాజ్ దంపతులు కాలనీ ఏర్పడినప్పటి నుంచి ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తూ ఎల్లవేళలా తమకు అండగా ఉంటున్నారని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనతో పాటు కాలనీ శ్రేయస్సుకు నిరంతరం పాటుపడుతున్నారని కొనియాడారు. ఇప్పుడు కాలనీ ప్రజల ఆధ్యాత్మిక అవసరాల కోసం తమ సొంత నిధులతో అందమైన వినాయక మండపాన్ని నిర్మించి ఇచ్చినందుకు వారికి కాలనీవాసుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే కాలనీ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి, చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డికి, వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ కృష్ణ, కాలనీ వాసులు శ్రీనివాస్ రావు, పాండు, వెం కటేశ్వర్లు, రాములు, రామాంజనేయు లు,స్థా నిక ప్రజాప్రతినిధులు, కాలనీ సంక్షేమ సం ఘం ప్రతినిధులు, మహిళలు, యువ కులు, భకు

## పోలీసు అమరుల త్యాగాలు చిరస్మరణీయం



- నక్సల్స్ దాడిలో అమరులైన ఐదుగురు పోలీసులకు ఘన నివాళి

**పాపన్నపేట, సెప్టెంబర్ 13, మెదక్ టుడే న్యూస్:**

విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరుల త్యాగాలు చిరస్మరణీయమని పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. 1999 సెప్టెంబర్ 13న పాపన్నపేట పోలీస్‌స్టేషన్‌పై జరిగిన నక్సల్స్ దాడిలో అమరులైన పోలీసులను ఆదివారం స్మరించుకున్నారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలోని అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అధికారులు, సిబ్బంది పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. నాటి దాడిలో హెడ్ కానిస్టేబుల్ రఘునందన్‌తో పాటు కానిస్టేబుళ్లు అబిద్ హుస్సేన్, ప్రసాద్, నర్సింలు, రాంచందర్ వీరమరణం పొందారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ అమరవీరుల కుటుంబ సభ్యులను పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా సన్మానిం చారు. ఈసందర్భంగా ఎస్సై శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరువలేనివన్నారు. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించిన అమరవీరుల త్యాగాలు పోలీసు శాఖకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్సై తుక్కయ్య, కానిస్టేబుళ్లు అనిల్, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వేదీరి టౌన్‌షిప్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఆవిష్కరణ





- కార్యాలయాన్ని ప్రారంభించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి
- పదవులకంటే కాలనీ అభివృద్ధే ముఖ్యం: ఉపేందర్ రెడ్డి

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 13: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని వేదీరి టౌన్‌షిప్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీ ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ మహేందర్ రెడ్డితో పాటు నూతన కార్యవర్గ సభ్యులందరినీ కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని (ఆఫీస్ రూం) ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజ సేవలో పదవులకంటే పనులే ముఖ్యమని పేర్కొన్నారు. కాలనీవాసులు ఏ సమస్యను దృష్టికి తీసుకొచ్చినా ఓర్పుతో వింటూ, ఎటువంటి భేషజాలకు పోకుండా అందరూ కలిసికట్టుగా సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాహిత వ్యవస్థను సమష్టిగా ముందుకు నడిపించాలని సూచించారు. అలాగే వేదీరి మెయిన్ రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభించే దిశగా స్థానిక ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లి వారి పూర్తి సహకారం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమానికి విచ్చేసి తమకు అండగా నిలిచిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డికి అసోసియేషన్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి మరియు ప్రతినిధులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్

- లక్ష్మీ సాయి మెడోస్, మధురానగర్ కాలనీలలో ఘనంగా మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



**అమీన్‌పూర్, సెప్టెంబర్ 13: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రకృతికి హాని కలిగించని మట్టి వినాయకులనే పూజించి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ బీరంగూడ డివిజన్, లక్ష్మీ సాయి మెడోస్ మరియు మధురానగర్ కాలనీలలో స్థానికులతో కలిసి ఆయన మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ, వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణహితంగా జరుపుకోవాలని సూచించారు. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల జల వనరులు కలుషితమై మూగజీవాలతో పాటు మానవ మనుగడ కూడా ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మన పూర్వీకులు నేర్పిన సంప్రదాయ పద్ధతిలో మట్టితో చేసిన ప్రతిమలను పూజించడమే భారతీయ సంస్కృతి అని స్పష్టం చేశారు. కాలనీ వాసులలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరుగుతుండడం శుభపరిణామమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి



**అమీన్‌పూర్,సెప్టెంబర్ 13: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రకృతికి హాని కలిగించని మట్టి వినాయకులనే పూజించి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి పిలుపునిచ్చారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని భారత నగర్ కాలనీలో స్థానికులతో కలిసి ఆయన మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణహితంగా జరుపుకోవాలని సూచించారు. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల జల వనరులు కలుషితమై మూగజీవాలతో పాటు మానవ మనుగడ కూడా ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మన పూర్వీకులు నేర్పిన సంప్రదాయ పద్ధతిలో మట్టితో చేసిన ప్రతిమలను పూజించడమే భారతీయ సంస్కృతి అని స్పష్టం చేశారు.

కాలనీ వాసులలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరుగుతుండడం శుభపరి ణామమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యు లు తల్లారి రాములు, సీనియర్ నాయ కులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొ న్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ స్వాగత తోరణాన్ని ప్రారంభించిన మహిళా కమిషన్ సభ్యురాలు గోక శశికళ యాదవ్ రెడ్డి



- ఆలయ అభివృద్ధికి పాటుపడటం అభినందనీయం: శశికళ యాదవ్ రెడ్డి
- గ్రామ కీర్తిని దశదిశలా చాటిన నాయకురాలు: బీరంగూడ గ్రామస్తుల ప్రశంసలు





**అమీన్‌పూర్, సెప్టెంబర్ 13: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలోని ప్రసిద్ధ, పురాతన పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయ రహదారిలో సొంత నిధులతో నిర్మించిన భారీ స్వాగత కమాన్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు, అమీన్‌పూర్ మాజీ సర్పంచ్ గోక శశికళ యాదవ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి తోరణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గోక శశికళ యాదవ్ రెడ్డి మాట్లాడుతూ... అమీన్‌పూర్ పరిధిలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ఎంతో మహిమాన్వితమైన పురాతన ఆలయమని కొనియాడారు. ఆలయ ప్రాశస్త్యాన్ని కాపాడుతూ, భక్తుల సౌకర్యార్థం సొంత ఖర్చులతో స్వాగత కమాన్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఆధ్యాత్మిక చింతనతో పాటు సమాజ సేవకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, ఆలయాల సమగ్ర అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు. అనంతరం ఆమె ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మన బీరంగూడ మల్లికార్జున స్వామి దేవస్థానం పూర్వకాలం నుంచీ ఎంతో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం. ఒకప్పుడు ఈ ఆలయ పరిసరాలన్నీ దట్టమైన అడవిగా ఉండేవి. క్రూర జంతువులు సంచరించడంతో కనీసం పది మంది గుంపుగా కలిసి వస్తేనే గుడికి రాలే పరిస్థితి ఉండేది. శ్రీశైలం చరిత్ర పుస్తకాల్లో చూసినా కూడా, ఇక్కడి నుంచి శ్రీశైలం వరకు అంతర్గుహ ఉన్నట్లు ప్రస్తావన ఉంది. భృగు మహర్షి తపస్సు చేసి దేవసభలు జరిపిన పవిత్రమైన స్థలమిది. శివరాత్రి వచ్చిందంటే చాలు... జిన్నారం, తెల్లాపూర్, సంగారెడ్డి పరిసర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు ఇక్కడికి తరలివచ్చేవారు."అప్పట్లో కేవలం బిహెచ్ఎల్ మాత్రమే కనిపించేది, మిగతాదంతా నిర్మానుష్యంగా ఉండేది. స్వామివారి, పార్వతీదేవి అనుగ్రహంతో బీరంగూడ, అమీన్‌పూర్ పరిధిలోని ఐదు గ్రామాల ప్రజల సహకారంతో ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దుకుంటూ వచ్చాం. నేను సర్పంచ్‌గా ఉన్న సమయంలోనే, 993 సర్వే నంబర్‌లోని 100 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఆలయ అవసరాలు, జాతర సౌకర్యార్థం తీర్మానం చేసి కలెక్టర్ గారికి అందించాం. అలాగే గుట్టను ఆనుకుని ఉన్న 33 ఎకరాల దేవాదాయ శాఖ భూమి ఆలయానికే అనుబంధంగా ఉంది. గత 20 సంవత్సరాలుగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాలుగు వైపులా మెట్లు, ఘాట్ రోడ్లు, సీసీ రోడ్లు, విద్యుత్ దీపాల వంటి మౌలిక వసతులు కల్పించాం. ప్రస్తుతం మహాశివరాత్రి పర్వదినాన దాదాపు రెండు లక్షల మంది భక్తులు స్వామివారి దర్శనానికి వస్తున్నారు. వారికి మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు, అలాగే ఆలయం చుట్టూ భక్తులు ప్రదక్షిణ చేసేలా పరిక్రమ మార్గం (రూట్ రోడ్), సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించాం. ఈ విషయాన్ని ఇప్పటికే కలెక్టర్ గారికి, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కులమతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా... స్థానిక ప్రజాప్రతినిధులు, చైర్మన్, గ్రామ పెద్దలు, భక్తులందరి అభిప్రాయాలు సేకరించి ఈ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నాం. ఈ మహాకార్యంలో మీరందరూ సహకరిం చాలని కోరుకుంటూ, మల్లికార్జున స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని మన స్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. బీరంగూడ గ్రామస్తు ల హర్షం:ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీరంగూడ గ్రామస్తులు మాట్లాడుతూ గోక శశికళ యాదవ్ రెడ్డి సేవలను ఘనంగా కొని యాడారు. గతంలో అమీన్‌పూర్ సర్పం చ్‌గా సుదీర్ఘకాలం పనిచేసి గ్రామాభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తుచేశారు. ఆమెతో పాటు ఆమె కుమారుడు సైతం కౌన్సిలర్‌గా ప్రజలకు నిరంతరం సేవలందించారని పేర్కొన్నారు. నిరంతరం ప్రజాసేవకే అంకితమైన గోక శశికళ యాదవ్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా ఉన్నత బాధ్యతలు దక్కడం తమ బీరంగూడ గ్రామా నికే గర్వకారణమని, ఆమె గ్రామానికి ఎంతో గుర్తింపు, పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనం తరం గ్రామస్తులు, ఆలయ ప్రతి నిధులు శశి కళ యాదవ్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భ్రమ రాంబ మల్లికార్జున స్వామి ఆలయం ఈవో దేవనాదం, బోయిని బాలరాజ్, కొల్లూరు మల్లేష్, దాసు యాదవ్, సుధాకర్ యాదవ్, గోక అనిరుద్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, బీరం గూడ గ్రామ స్తులు, కాలనీవాసులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితమే లక్ష్యంగా మట్టి గణపతుల ఉచిత పంపిణీ

- ఆల్విన్ కాలనీలో విశేష స్పందన
- టీమ్ పార్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విగ్రహాల అందజేత
- ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ యువజన విభాగ సమన్వయకర్త ఆదిత్యరెడ్డి



**పటాన్‌చెరు, సెప్టెంబర్ 13: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలంగాణ యువజన విభాగ సమన్వయకర్త ఆదిత్యరెడ్డి పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా టీమ్ పార్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం జేపీ కాలనీ పరిధిలోని ఆల్విన్ కాలనీలో మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక మల్లన్న ఆలయం ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆదిత్యరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కాలనీవాసులకు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయక చవితి వేడుకల్లో ప్రతి ఒక్కరూ పర్యావరణ హితానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సహజసిద్ధమైన మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా ప్రకృతికి ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. రసాయన రంగులతో తయారుచేసిన విగ్రహాలకు స్వస్తి పలికి, పర్యావరణానికి మేలు చేసే మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలని నిర్వాహకులు కోరారు. ప్రకృతి పరిరక్షణ ఉద్యమంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని మట్టి విగ్రహాలను స్వీకరించారు.

# మల్లారెడ్డి కాలనీలో ఘనంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

- పర్యావరణ హితంగా పండుగ జరుపుకోవాలి: మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి



**అమీన్‌పూర్, సెప్టెంబర్ 13: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు నియోజకవర్గం, బీరంగూడ డివిజన్ పరిధిలోని మల్లారెడ్డి కాలనీలో కాలనీ 'మట్టి గణపతి టీమ్' ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్థానికులకు మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహాల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల ప్రకృతికి, జల వనరులకు తీరని నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మట్టి వినాయక విగ్రహాలనే పూజించి, పర్యావరణ హితంగా పండుగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కాలనీవాసులు, యువత చొరవ తీసుకుని పర్యావరణ పరిరక్షణ కోసం ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మట్టి గణపతి బృందం వాలంటీర్లు, కాలనీ పెద్దలు, మహిళలు, యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ కులగణనకు ప్రత్యేక యూనిక్ కోడ్‌లు కేటాయించాలి

## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



దేశవ్యాప్తంగా బీసీ కులగణనను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించి, ప్రతి కులానికి ప్రత్యేకమైన యూనిక్ కోడ్ కేటాయించిన తర్వాతే జనగణన చేపట్టాలని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. కులగణన చేస్తామని గతంలో హామీ ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు మాట తప్పిందని ఆరోపించారు. బీసీ కులగణన అంశంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. న్యూఢిల్లీలోని జవహర్ భవన్‌లో నిర్వహించిన ఓబీసీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. దేశవ్యాప్తంగా బీసీ కులగణనను శాస్త్రీయంగా నిర్వహించాలంటే ప్రతి కులానికి ప్రత్యేక కోడ్ కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంతో పాటు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో జనాభా నిష్పత్తి ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలంటే కులగణన కీలకమని పేర్కొన్నారు.

ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే బీసీ కులాలకు కూడా ప్రత్యేక కోడ్‌లు కేటాయించాలని శ్రీనివాస్ గౌడ్ సూచించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఒకే కులాన్ని వేర్వేరు పేర్లతో పిలుస్తున్న పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని సమగ్ర జాబితా రూపొందించాలన్నారు. ధోబి--రజక, నాయీ బ్రాహ్మణ--మంగలి, గౌడ్--ఈడిగ, శ్రీశైన--నాడార్, ముదిరాజ్, ఫిషర్‌మెన్ తదితర కులాలకు రాష్ట్రాల వారీగా వేర్వేరు పేర్లు ఉన్నాయని తెలిపారు. కేవలం కులం పేరును అడిగి నమోదు చేస్తే స్పెల్లింగ్, ఉచ్చారణలోని చిన్నపాటి తేడాల కారణంగా ఒకే కులానికి చెందినవారు వేర్వేరు కులాలుగా నమోదయ్యే ప్రమాదం ఉందన్నారు. 2011లో కులగణన నిర్వహించిన సమయంలో కులాల పేర్లను శాస్త్రీయంగా వర్గీకరించకపోవడంతో లక్షలాది కులాలు ఉన్నట్లు నమోదు చేసిన పరిస్థితి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. బ్రిటిష్ పాలనలో 1931లో కులగణన నిర్వహించినప్పుడు సుమారు 4,300 కులాలు నమోదైన విషయాన్ని గుర్తుచేశారు. సరైన కుల జాబితా, కోడ్ వ్యవస్థ లేకుండా కులగణన నిర్వహిస్తే మళ్లీ అనేక రకాల పేర్లు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. రాష్ట్రాల వారీగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల జాబితాలను పరిగణనలోకి తీసుకుని దేశవ్యాప్తంగా ఓబీసీ కులాల సమగ్ర జాబితాను రూపొందించాలని కోరారు. ప్రతి కులానికి ప్రత్యేకమైన యూనిక్ కోడ్ ఇవ్వాలని, అప్పుడే వృత్తి ఆధారిత కులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. లేకపోతే బీసీ కులగణన పేరుతో మోసం చేసినట్లవుతుందని వ్యాఖ్యానించారు.

రాహుల్ గాంధీ ప్రకటించిన "జిత్నీ ఆబాదీ ఉత్నా హిస్సా" నినాదం అమలు కావాలంటే ముందుగా దేశంలో బీసీల జనాభా ఎంత ఉందో కచ్చితంగా లెక్కించాల్సిన అవసరం ఉందన్నారు. కులగణన అంశంపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలు గట్టిగా ప్రశ్నించాలని, జంతర్ మంతర్ వద్ద జరిగే ఆందోళనలకు మద్దతుగా నిలవాలని డిమాండ్ చేశారు.

బీజేపీతో పాటు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్‌కు కూడా బీసీ కులగణన విషయంలో బాధ్యత ఉందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు న్యాయం జరగాలన్నా బీసీ జనాభా, వారి ప్రాతినిధ్యం స్పష్టంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. దేశవ్యాప్తంగా బీసీ నాయకులు, మేధావులు, సామాజిక సంఘాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టేందుకు కాస్ట్ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. లక్షలాది మందితో ఆందోళనలు నిర్వహించి, ఎంపీలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసి బీసీ కులగణనలో శాస్త్రీయ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తామని చెప్పారు. ఒకే కులం ఒక రాష్ట్రంలో ఓసీగా, మరో రాష్ట్రంలో బీసీగా, ఇంకో రాష్ట్రంలో ఎస్సీ లేదా ఎస్టీగా ఉండే పరిస్థితులు ఉన్నాయని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్రాల వారీగా ఉన్న వర్గీకరణను పరిగణనలోకి తీసుకుని దేశవ్యాప్తంగా కులాల సమగ్ర జాబితాను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

జనగణనలో ప్రత్యేకంగా బీసీ కాలమ్ ఏర్పాటు చేసి, శాస్త్రీయమైన కోడ్ వ్యవస్థను అమలు చేస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందని సూచించారు. దేశవ్యాప్తంగా బీసీలను ఐక్యం చేసి కార్యాచరణ చేపట్టి, బీసీ కులగణన కోసం దేశవ్యాప్త ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.

# గర్భనిరోధక ట్యాబ్లెట్లను ఎక్కువగా వాడే మహిళల్లో సంభవించే పోషకాల లోపం ఇదే ఏం చేయాలంటే



మహిళలు గర్భనిరోధక ట్యాబ్లెట్లను ఎక్కువగా గర్భధారణను నివారించేందుకు ఉపయోగిస్తుంటారు. అయితే ఈ ట్యాబ్లెట్లు శరీరంలోని హార్మోన్ సంకేతాలను మార్చడంతో పాటు, కాలక్రమేణా కొన్ని పోషకాలను శరీరం గ్రహించే, ఉపయోగించే, నిల్వ చేసుకునే విధానంపై కూడా ప్రభావం చూపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా గర్భనిరోధక ట్యాబ్లెట్లను దీర్ఘకాలంగా ఉపయోగించే మహిళలు తమ ఆహారంలో కొన్ని విటమిన్లు, ఖనిజాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం మంచిదని సూచిస్తున్నారు. పోషకాల స్థాయిలు తగ్గినా ప్రతిసారీ సాధారణ రక్త పరీక్షల్లో స్పష్టంగా కనిపించవు. కొందరిలో మానసిక స్థితి, శక్తి స్థాయిలు, చర్మ ఆరోగ్యం, నిద్ర లేదా అనారోగ్యం నుంచి కోలుకునే విధానంలో మార్పులు కనిపిస్తాయి. అందుకే శరీరంలో వచ్చే మార్పులను నిర్లక్ష్యం చేయకుండా, అవసరమైతే నిపుణుల సలహా తీసుకోవడం ముఖ్యం.

**విటమిన్ బి6, బి12..**

విటమిన్ బి6పై మహిళలు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఇది మానసిక స్థితిని నియంత్రించడంలో, నాడీ సంకేతాలకు సంబంధించిన రసాయనాల తయారీలో, హార్మోన్ల జీవక్రియలో కీలక పాత్ర పోషిస్తుంది. చికెన్, సాల్మన్ చేప, అరటిపండ్లు, పొద్దుతిరుగుడు విత్తనాల్లో విటమిన్ బి6 లభిస్తుంది. విటమిన్ బి12 కూడా శరీరానికి ఎంతో అవసరం. శక్తి ఉత్పత్తి, నాడీ వ్యవస్థ పనితీరు, ఎర్ర రక్త కణాల తయారీలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. గుడ్లు, పాల ఉత్పత్తులు, మాంసం, విటమిన్ బి12తో సమృద్ధి చేసిన పోషక ఈస్ట్ వంటి ఆహారాల ద్వారా దీన్ని పొందవచ్చు. ఫోలేట్ కూడా మహిళల ఆహారంలో ఉండాల్సిన ముఖ్యమైన పోషకం. శరీరంలోని కణాల తయారీ, మరమ్మత్తు ప్రక్రియలకు ఇది అవసరం. భవిష్యత్తులో గర్భధారణను పరిగణనలోకి తీసుకునే మహిళలకు ఫోలేట్ మరింత ముఖ్యమైనదిగా నిపుణులు పేర్కొంటున్నారు. ఆకుకూరలు, పప్పులు, ఆస్పరాగస్, సిట్రస్ పండ్లలో ఫోలేట్ లభిస్తుంది.

**మెగ్నీషియం..**

మెగ్నీషియం కూడా గమనించాల్సిన మరో ముఖ్యమైన ఖనిజం. మానసిక స్థితి, నిద్ర నాణ్యత, కండరాల పనితీరులో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. గుమ్మడి గింజలు, పాలకూర, డార్క్ చాక్లెట్, బాదం వంటి ఆహారాల్లో మెగ్నీషియం సమృద్ధిగా ఉంటుంది. జింక్ రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడంతో పాటు చర్మం గాయాలను నయం చేయడంలో, హార్మోన్ల సమతుల్యతలో కూడా కీలకపాత్ర పోషిస్తుంది. షెల్‌ఫిష్, శనగలు, జీడిపప్పు వంటి వాటిలో జింక్ లభిస్తుంది. సెలీనియం శరీరంలో యాంటీఆక్సిడెంట్‌గా పనిచేయడంతోపాటు థైరాయిడ్ గ్రంథి పనితీరుకు కూడా మద్దతు ఇస్తుంది. బ్రెజిల్ నట్స్, గుడ్లు, చేపలు సెలీనియంను అందించే మంచి ఆహార వనరులు.


**విటమిన్ సి..**

విటమిన్ సి కూడా మహిళల ఆరోగ్యానికి అవసరమైన పోషకాలలో ఒకటి. ఇది కణాలను రక్షించడంతోపాటు కొల్లాజెన్ తయారీలో సహాయపడుతుంది. ముఖ్యంగా చర్మ ఆరోగ్యానికి కొల్లాజెన్ కీలకం. కివీ పండు, క్యాప్సికమ్, బ్రోకలీ, స్ట్రాబెర్రీల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. విటమిన్ ఇ కణాలను రక్షించడంలో, చర్మ ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడుతుంది. పొద్దుతిరుగుడు విత్తనాలు, బాదం, అవకాడో వంటి ఆహారాల్లో విటమిన్ ఇ లభిస్తుంది. కాబట్టి గర్భనిరోధక ట్యాబ్లెట్లను ఉపయోగించే మహిళలు ఈ పోషకాలు లభించే ఆహారాలను తమ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. అయితే గర్భనిరోధక ట్యాబ్లెట్లు వాడుతున్న ప్రతి మహిళలో ఈ పోషకాలు తప్పనిసరిగా లోపిస్తాయని భావించాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. ఈ మార్పుల గురించి తెలుసుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని మరింత మెరుగ్గా అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా చాలా కాలంగా గర్భనిరోధక ట్యాబ్లెట్లను ఉపయోగిస్తూ, తమ శక్తి, మానసిక స్థితి, నిద్ర, చర్మం లేదా ఇతర ఆరోగ్య అంశాల్లో మార్పులను గమనించే మహిళలు అవసరమైతే వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

# గ్రేడ్-1 ఫ్యాటీ లివర్ అంటే ఏమిటి

## లక్షణాలు ఎలా ఉంటాయి ఏం చేయాలి

కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం ప్రస్తుతం చాలామందిలో కనిపిస్తున్న సమస్య. ప్రారంభ దశలో దీనిని గ్రేడ్-1 ఫ్యాటీ లివర్ అంటారు. ఈ దశలో కాలేయంలో కొవ్వు పరిమాణం తక్కువగానే ఉన్నప్పటికీ, సమస్యను నిర్లక్ష్యం చేస్తే క్రమంగా మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంటుంది. అయితే జీవనశైలిలో సరైన మార్పులు చేసుకోవడం ద్వారా గ్రేడ్-1 ఫ్యాటీ లివర్‌ను తిరిగి సాధారణ స్థితికి తీసుకురావచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు. గ్రేడ్-1 ఫ్యాటీ లివర్‌ను వైద్య పరిభాషలో స్వల్ప స్థాయి ఫ్యాటీ లివర్ అని కూడా అంటారు. కాలేయంలోని కణాల్లో కొద్ది మొత్తంలో కొవ్వు పేరుకుపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుంది. ఈ దశలో కాలేయ నిర్మాణం సాధారణంగానే ఉంటుంది. అందువల్ల ఇతర దశలతో పోలిస్తే శరీరం లోని ఇతర అవయవాలపై దీని ప్రభావం తక్కువగా ఉంటుంది. భారత్‌లో గ్రేడ్-1 ఫ్యాటీ లివర్ ఎక్కువగా కనిపిస్తోందని, వివిధ వయసుల వారిలో దీని వ్యాప్తి పెరుగుతోందని ది లాన్సెట్ జర్నల్ పేర్కొంది. భారత్‌లో దీని ప్రాబల్యం 38.9 శాతంగా ఉన్నట్లు తెలిపింది



**ప్రారంభ దశలోనే మార్పులు అవసరం..**

చాలామందికి ఫ్యాటీ లివర్ ఉన్న విషయం ఇతర ఆరోగ్య సమస్యల కోసం వైద్య పరీక్షలు చేయించుకున్నప్పుడు అనుకోకుండా బయటపడుతుంది. దీనికి కారణం ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు సాధారణంగా కనిపించకపోవడమే. అయితే సమస్యను పట్టించుకోకుండా వదిలేస్తే గ్రేడ్-1 నుంచి గ్రేడ్-2 దశకు చేరుకుని కాలేయ పనితీరుపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. గ్రేడ్-1 ఫ్యాటీ లివర్‌ను గుర్తించడానికి సాధారణంగా అల్ట్రాసౌండ్ పరీక్షను ఉపయోగిస్తారు. ప్రారంభ దశలోనే జీవనశైలిలో మార్పులు చేసుకుంటే కాలేయంలో పేరుకుపోయిన కొవ్వును తగ్గించి ఈ పరిస్థితిని తిరిగి సాధారణ స్థితికి తీసుకురావచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా బరువు తగ్గడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా కాలేయంలో కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గించవచ్చు. గ్రేడ్-1 ఫ్యాటీ లివర్ వల్ల ప్రమాదం సాధారణంగా తక్కువగానే ఉంటుంది. అయితే ఈ నిర్ధారణ వచ్చిన తర్వాత జీవనశైలిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం అవసరం. ఇది తిరిగి తగ్గే అవకాశం ఉన్న సమస్యే అయినప్పటికీ, ఆరోగ్యకరమైన అలవాట్లను క్రమం తప్పకుండా పాటించడం చాలా ముఖ్యం. నిర్లక్ష్యం చేస్తే ఇది తదుపరి దశకు చేరుకునే అవకాశం ఉంటుంది. అప్పుడు అలసట, పొట్ట పైభాగంలో నిండుగా లేదా భారంగా అనిపించడం, కాలేయానికి సంబంధించిన పరీక్షల్లో ఎంజైమ్‌ల స్థాయిలు అసాధారణంగా ఉండడం వంటి సమస్యలు కనిపిస్తాయి.

**లక్షణాలు ఎలా ఉంటాయి..**

గ్రేడ్-1 ఫ్యాటీ లివర్ ఉన్నవారిలో చాలా మందికి ఎలాంటి స్పష్టమైన లక్షణాలు కనిపించవు. కొందరిలో స్వల్ప స్థాయి వాపు కారణంగా అలసట ఉంటుంది. మరికొందరికి పొట్టలో స్వల్ప అసౌకర్యం లేదా భారంగా అనిపిస్తుంది. పొట్ట ఉబ్బరం, నిండుగా అనిపించడం కూడా కనిపిస్తాయి. కారణం స్పష్టంగా తెలియని బలహీనత కూడా కొందరిలో ఉంటుంది. అయితే ఈ లక్షణాలకు అనేక ఇతర కారణాలు కూడా ఉంటాయని గుర్తుంచుకోవాలి. కాలేయంలో నొప్పిని గుర్తించే నరాలు చాలా తక్కువగా ఉండడం వల్ల కూడా ఫ్యాటీ లివర్ ఉన్నప్పటికీ చాలామందికి ఎలాంటి లక్షణాలు కనిపించవు. అలాగే ప్రారంభ దశలో కాలేయంలో వాపు చాలా స్వల్పంగా ఉండడం వల్ల శరీరంలో ఏదో సమస్య జరుగుతోందనే సంకేతం మెదడుకు స్పష్టంగా అందదు. అందుకే అనుకోకుండా ఫ్యాటీ లివర్ ఉన్నట్లు తేలినప్పుడు భయపడకుండా, ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టడం ముఖ్యం. గ్రేడ్-1 ఫ్యాటీ లివర్‌కు అనేక కారణాలు ఉంటాయి. శరీరంలో కొవ్వు క్రమంగా పేరుకుపోయే ప్రక్రియలో భాగంగా కాలేయంలోనూ కొవ్వు నిల్వ అవుతుంది. కూడా దీనికి కారణం అవుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో శరీర కణాలు ఇన్సులిన్‌కు సరిగ్గా స్పందించవు.

# కేసీఆర్ ఆరోగ్యం ఉండాలని కొమురవెల్లి మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

**బీబీనగరం:** తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ ఇంటి ముందు కాంగ్రెస్ నాయకులు చావు డప్పు కొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బీసీ జనసభ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ ఆధ్వర్యంలో కొమురవెల్లి మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేసీఆర్‌కు ఎలాంటి ఆపద కలగకూడదని, ఆయన ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ మల్లన్న స్వామి సన్నిధిలో 21 పట్నాలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ పట్ల కాంగ్రెస్ నాయకులు కనీస గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయంగా కేసీఆర్‌ను ఎదుర్కోలేకనే వ్యక్తిగత విమర్శలు, అవమానకర చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులకు ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి తెలంగాణ ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రాష్ట్రానికి అండగా నిలవాలని కోరుకుంటూ మల్లన్న స్వామిని ప్రార్థించామన్నారు. కేసీఆర్ ఆరోగ్యంగా, నిర్వహించినట్లు తెలిపారు.

# 69 అడుగుల ఎకో ఫ్రెండ్లీ గణపయ్య - ఖైరతాబాద్ గణేశుడి విగ్రహ విశేషాలు ఇవే!

హైదరాబాద్: హైదరాబాద్‌లో ఖైరతాబాద్ బడా గణేశుడు అంటే ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. గణేశ్ నవరాత్రులు అంటే అందరి చూపు ఈయనపైనే ఉంటుంది. విగ్రహ తయారీ పనులు ప్రారంభం నుంచి వినాయకుడి ఆగమన్, నిమజ్జనం వరకు ప్రతి దశ ఎంతో కీలకంగా ఉంటుంది. ప్రతీ కైంకర్యం ఒక పండుగలా జరుగుతుంది. ఏటా సరికొత్త రూపంలో కొలువుదీరే ఈ బడా గణేశుడు ఈసారి పంచముఖ సంకటహర మహా గణపతి రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నాడు.అయితే ఈ భారీ విగ్రహం వెనక వందలాది మంది కళాకారుల శ్రమ దాగి ఉంటుంది. 3 నెలల పాటు పలు రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు పగలు, రాత్రి తేడా లేకుండా కష్టపడి ఈ మహా విగ్రహానికి జీవం పోస్తారు. అయితే ఈసారి ఖైరతాబాద్ బడా గణనాథుడి తయారీ, కళాకారుల శ్రమ ఏంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.ఒక్క అడుగుతో ప్రారంభమై గణేశుడి నిర్మాణ పనులు మొదటగా నిర్జల



ఏకాదశి రోజున కర్రపూజతో మొదలవుతాయి. అంటే వినాయక చవితికి మూడు నెలల ముందే గణేశ్ విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభిస్తారు. గత కొన్నేళ్లుగా పర్యావరణహితమైన మట్టి గణపతినే ఉత్సవ సమితి తయారు చేయిస్తోంది. ప్రధాన విగ్రహంతో పాటు పక్కన నెలకొల్పే చిన్న విగ్రహాలను కూడా మట్టితోనే ఏర్పాటు చేస్తారు. 1954 నుంచి ఖైరతాబాద్? ఉత్సవాలు ఎంతో ఘనంగా కొనసాగుతూ వస్తున్నాయి.

ఒక్క అడుగుతో ప్రారంభమై 70 అడుగులకు పైగా విగ్రహం ఎత్తు పెంచుతూ తయారు చేశారు. అయితే కరోనా అనంతరం ఏటా క్రమంగా ఒక్కో అడుగు ఎత్తు తగ్గిస్తూ వస్తున్నారు.బడా గణేశుడికి రూపమిచ్చారిలా ఈ ఏడాది 69 అడుగుల పంచముఖ సంకటహర మహాగణపతిని సిద్ధం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన 150 మందికి పైగా కళాకారులు ఈ నిర్మాణంలో భాగమయ్యారు. ముందుగా భారీ విగ్రహానికి అంతర్గత నిర్మాణాన్ని సిద్ధం చేశారు. స్టీల్ రాడ్లు, మెష్, కలపతో కూడిన సపోర్టింగ్ నిర్మాణంతో వినాయకుడి ఆకృతికి రు. ముందుగా భారీ విగ్రహానికి అంతర్గత పునాది వేశారు. ఆ తర్వాత ఎండిన వరి గడ్డిని పొరలుగా అమర్చి దానిపై మట్టి, ఇసుక మిశ్రమాన్ని పూస్తూ ఒక్కో అవయవానికి రూపం ఇచ్చారు.ఎకో ఫ్రెండ్లీ పదార్థాలతో తయారీగత కొన్నేళ్లుగా పర్యావరణ హితంగా విగ్రహాన్ని రూపొందిస్తున్నారు. విగ్రహ తయారీ కోసం రాజస్థాన్ నుంచి తెచ్చిన సుమారు 1000 బ్యాగుల నేచురల్ రివర్ క్లే పౌడర్?ను హైదరాబాద్‌లో లభించే ఇసుకతో కలిపి వినియోగించారు. 30 టన్నుల స్టీల్, 22 టన్నుల కర్రలు, వందల మోపుల గడ్డి ఇలా ఎకో ఫ్రెండ్లీ పదార్థాలతో విగ్రహ తయారీ చేశారు. ప్రధాన గణేశుడే కాదు పక్కన ప్రతిష్ఠించే విగ్రహాలను కూడా ఇదే తరహాలో తయారు చేస్తారు. మొదటగా విడి భాగాలను స్టీల్ తో మౌల్డ్ తయారు చేసుకుని, తర్వాత మట్టి పనులు ప్రారంభిస్తారు. ఇలా ఒక్కో భాగాన్ని తీర్చిదిద్దడం వెనక ఎంతో నైపుణ్యం దాగి ఉంటుంది.మట్టి పగుళ్లు రాకుండా సుతిలి పొడి, ఇసుక, గడ్డి మిశ్రమంతో విగ్రహ పైభాగాన్ని సున్నితంగా తీర్చిదిద్దారు. చివరిగా వాటర్ కలర్స్?తో విగ్రహానికి తుది మెరుగులు దిద్దారు. చూడటానికి ఎంతో అందంగా కనిపించే ఈ 69 అడుగుల మహాగణపతి వెనక మూడు నెలల ప్రణాళిక, 150 మందికి పైగా శ్రామికులు శ్రమ, పలు రాష్ట్రాల కళాకారుల నైపుణ్యం దాగి ఉన్నాయి.

# వచ్చే ఎన్నికల్లో మేమే గెలుపు గుర్రాలకు టికెట్లిస్తాం.



హైదరాబాద్ :తెలంగాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించిన తర్వాత ఆమె భర్త, కాంగ్రెస్ సీనియర్ నేత కొండా మురళి తొలిసారిగా స్పందించారు. వరంగల్‌లో కాంగ్రెస్ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తాము పార్టీ మారుతున్నామంటూ వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. పదవి కోసం ఆత్మగౌరవాన్ని వదులుకోబోమని, కాంగ్రెస్‌ను వీడే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు.ఒక్కసారి సారీ చెబితే చాలని కాంగ్రెస్ నాయకులు సురేఖతో అన్నారని, కానీ పదవి ఉంటే ఉండనీ, పోతే పోనీ, క్షమాపణ మాత్రం చెప్పనని సురేఖ కరాఖండిగా చెప్పిందని మురళి ఆనాటి పరిణామాలను వివరించారు. పదవులు ఈరోజు వచ్చి రేపు పోతాయని, కానీ కృతజ్ఞత తమ రక్తంలో, కుటుంబంలో ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని, తమ విధేయత కాంగ్రెస్ పార్టీకేనని స్పష్టం చేశారు.రాహుల్‌గాంధీ వల్లే సురేఖకు ఎమ్మెల్యేగా గెలిచే అవకాశం వచ్చిందని, ఆయన్ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని కొండా మురళి ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు గుర్రాలకు తామే టికెట్లిస్తామని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ వంటి నేతలు కూడా ఎన్నో పోరాటాలు చేసి పైకి వచ్చారని ఆయన గుర్తుచేశారు. త్వరలో జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో చురుగ్గా పాల్గొంటామని తెలిపారు.ఈ సందర్భంగా కొండా మురళి భావోద్వేగానికి గురయ్యారు. 'నా శరీరంలో నాలుగు బుల్లెట్లు ఉన్నాయి, అయినా ఇంకా బతికే ఉన్నా' అన్నారు. తానూ, సురేఖ ఒకే మాటపై ఉంటామని, అయితే తమ కుమార్తె రాజకీయ భవిష్యత్తు ఆమె ఇష్టమని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలతో కొండా దంపతులు కాంగ్రెస్‌లోనే కొనసాగుతారని స్పష్టత వచ్చినట్లయింది.

## ఉద్యోగులు, మీడియాపై పోలీసుల దౌర్జన్యం.



**హైదరాబాద్** కుత్బుల్లాపూర్ జలమండలి విభాగంలో మీటర్ రీడర్‌గా పనిచేస్తున్న కిరణ్ అనే వ్యక్తి జీతాలు రాక గుండెపోటుతో మృతి చెందాడని తెలిసిందే. కొద్ది రోజులుగా జలమండలి కార్మికుల సమ్మెలో పాల్గొంటున్న కిరణ్.. అధికారుల వేధింపులు, జీతాలు రాకపోవడం, ఉద్యోగ భద్రతపై తీవ్ర ఆవేదనకు గురైనట్లు తోటి ఉద్యోగులు తెలిపారు. రోజూ సమ్మెలో పాల్గొంటూ తెలంగాణ ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని పోరాడుతున్న క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురై గుండెపోటుతో మృతి చెందాడని పేర్కొన్నారు.ఈ క్రమంలో హైదరాబాద్ -- బాలానగర్ సమీపంలోని ఫతేనగర్‌లో నిరసనలో పాల్గొని వచ్చాక గుండెపోటుతో చనిపోయిన జలమండలి మీటర్ రీడర్ కిరణ్ ముదిరాజ్ ఇంటి వద్ద పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ప్రభుత్వ తీరు విరుచుకుపడుతూనే.. మరోవైపు ఉద్యోగులను గల్లా పట్టుకుని లాక్కెళ్లడం వీడియోలో చూడొచ్చు. పోలీసుల తీరుపై తీవ్ర అభ్యంతరం చేస్తున్నప్పటికీ వినకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరించడం చూడొచ్చు. దీనికి సంబంధించిన వీడియో కాంగ్రెస్ సర్కార్‌లో ఖాకీల అరాచకం ఎలా ఉందో చెప్పకనే చెబుతోంది.

# వినాయకుడి రూపంలోనే మనకు ఎన్నో సందేశాలు

సిద్దిపేట జిల్లా, ఆగస్టు 13 : విఘ్నేశ్వరుడు దేవుడే కాకుండా ప్రజలందరికీ మార్గదర్శకుడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. అమర్నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం సిద్దిపేట పట్టణంలోని వెంకటేశ్వర ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వినాయక విగ్రహాన్ని ఎంత పెద్దగా పెట్టామన్నది ముఖ్యం కాదని.. ఎంత భక్తిశ్రద్ధలతో పూజించామన్నదే ముఖ్యమన్నారు. ఊరికి ఒక మట్టి విగ్రహాన్ని ఏర్పాటుచేసి పూజించాలని తాను గతంలో చెప్పానని గుర్తు చేశారు. ఏ గ్రామంలోనైనా, వార్డులోనైనా ఒక్కటే ఒక మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటే తాను పర్మినెంట్ షెడ్డు నిర్మించి ఇస్తానని పిలుపునిచ్చారు...రసాయనాలతో కూడిన వినాయకులను చెరువులో నిమజ్జనం చేయడంతో నీళ్లలో ఉండే జీవరాశులు చనిపోవడంతోపాటు భూమి కలుషితమై ప్రజా ఆరోగ్యానికి కీడు చేసే క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు... వినాయకుడి రూపంలోనే మనకు ఎన్నో సందేశాలు ఉన్నాయి. ఆయన పెద్ద తల గొప్పగా ఆలోచించమని చెబుతుంది... పెద్ద చెవులు ప్రజల మాట వినాలని చెబుతాయి... చిన్న కళ్లు లక్ష్యంపై దృష్టి పెట్టాలని చెబుతాయి. ఆయన తొండం పరిస్థితులకు అనుగుణంగా



ముందుకు సాగాలని నేర్పుతుంది. అందుకే గణపతి కేవలం పూజించే దేవుడు మాత్రమే కాదు... మన జీవితానికి మార్గదర్శకుడన్నారు..ప్రకృతిని ప్రేమించి, పుష్పాలను ప్రేమించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ వారిదన్నారు. దక్షిణ భారతదేశంలోనే అమర్నాథ్ అన్నా సేవ సమితి ప్రసిద్ధిగాంచిందన్నారు. అమర్నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో 16 సంవత్సరాలుగా మంచు కొండల్లో సేవలందించడం గొప్ప విషయమన్నారు. అలాగే ప్రకృతిని ప్రేమిస్తూ 16 సంవత్సరాలుగా సిద్దిపేటలో ప్రతి సంవత్సరం 10 వేల మట్టి విగ్రహాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. మనం ఏ కార్యక్రమం చేపట్టిన ముందు విఘ్నేశ్వరుని పూజించే చేపడుతామని ఆ విఘ్నేశ్వరుడి ఆశీర్వాదంతో ప్రజలందరూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నానారు.విఘ్నేశ్వరుడి దయతో విఘ్నాలు తొలగాలి.వినాయక చవితి పర్వదినం సందర్భంగా హరీశ్ రావు ప్రజలందరికి వినాయకచవితి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పర్వదినాన్ని ప్రజలంతా కుటుంబసమేతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి. సకల కార్యాలకు ప్రథమ పూజ చేసేది, పూజించేది విఘ్నేశ్వరుడినే... ఆ దేవుడి అనుగ్రహంతో విఘ్నాలు తొలిగి అన్నింటా శుభం చేకూరాలన్నారు. నిర్విఘ్నంగా అన్ని కార్యాలు నెరవేరాలి.. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని చెప్పారు.. మట్టి గణపతి ప్రతిమను పూజించాలి 'మట్టి గణపతే మహా గణపతి అని అన్నారు.

# పోలీస్ కస్టడీకి ఆర్మీ ఆయుధాల చోరీ కేసు నిందితుడు - పూర్తి నెట్‌వర్క్‌పై ఆరా తీయనున్న పోలీసులు

హైదరాబాద్ : సికింద్రాబాద్ బొల్లారం కంటోన్మెంట్‌లోని మద్రాస్ రెజిమెంట్‌లో ఆర్మీ ఆయుధాల చోరీ కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం వెలుగుచూసిన వెంటనే అప్రమత్తమైన ఆర్మీ, పోలీసులు, నిఘా వర్గాలు రంగంలోకి దిగాయి. ఎట్టకేలకు చోరీకి గురైన 10 రోజుల అనంతరం ఆయుధాలను ఇటీవల స్వాధీనం చేసుకోవడంతోపాటు నిందితుడిని కూడా అరెస్ట్ చేశారు. ఈ కేసును మరింత లోతుగా విచారించేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.15వ తేదీ నుంచి పోలీస్ కస్టడీఇందులో భాగంగ ఆయుధాల కేసు ప్రధాన సూత్రధారిగా ఉన్న నిందితుడు మల్లేశ్‌ను సికింద్రాబాద్ కోర్టులో హాజరుప ్రిచారు. కోర్టు నిందితుడికి 7



రోజులపాటు పోలీస్ కస్టడీకి అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకుంది. కోర్టు ఆదేశాలతో ఈనెల 15వ తేదీ నుంచి వారం రోజులపాటు నిందితుడిని పోలీసులు విచారించనున్నారు. అసలు కుట్రదారులెవరు :పటిష్ఠ భద్రత ఉన్న ప్రాంతం నుంచి ఏకంగా ఆర్మీ ఆయుధాలనే చోరీ చేయడంపై పోలీసులు ముమ్మ రంగా దర్యాప్తు చేయనున్నారు. ఈ ఘటన వెనుక ఉన్న అసలు కుట్రదా రులు ఎవరు దీని వెనుక ఉన్న ముఠా నెట్‌వర్క్ ఏంటి? ఆయుధాల ను ఎవరికి ఇవ్వాలనుకున్నారు? వంటి వివరాలను రాబట్టనున్నారు .కేవలం ఒకే కోణంలో కాకుండా, కేసులోని అనుమానితులనూ నిందితుడు మల్లేశ్‌తో ముఖాముఖి కూర్చోబెట్టి ఉమ్మడిగా విచారించాలని పోలీసులు ప్లాన్ చేస్తున్నారు. నిందితుల వాంగ్మూలాల్లోని తేడాలను బట్టబయలు చేస్తూ అసలు నిజాలను తెలుసుకొనేందుకు పక్కా ప్రణాళికతో వ్యవహరించనున్నారు.లోపలి వ్యక్తుల హస్తం ఉందా?అత్యంత భద్రత కలిగిన ప్రాంతం నుంచి ఆర్మీ ఆయుధాలను బయటకు తీసుకురావడం వెనుక లోపలి వ్యక్తుల హస్తం ఉందా? చోరీ వెనుక మొత్తం ఎంతమంది ఉన్నారనే వివరాలను పోలీసులు తమ దర్యాప్తులో భాగంగా నిగ్గు తేల్చనున్నారు. నిందితుడు మల్లేశ్? నుంచి లభించే ఆధారంగా ఆధారంగా లోతైన దర్యాప్తు చేపట్టాలని నిర్ణయించారు.ఈ మొత్తం దర్యాప్తులో వెలుగులోకి వచ్చే అన్ని వివరాలను ఎన్?ఐఏ సహా ఇతర దర్యాప్తు సంస్థలకు అందించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నెల 15 నుంచి ప్రారంభమయ్యే పోలీస్? కస్టడీలో భాగంగా మరిన్ని కీలక వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## టిమ్స్‌లో రాష్ట్రస్థాయి మల్టీ స్పెషాలిటీ రోబోటిక్ సర్జరీ వర్క్‌షాప్ ప్రారంభం



**హైదరాబాద్:** డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (లో రాష్ట్రస్థాయి మల్టీ స్పెషాలిటీ రోబోటిక్ సర్జరీ వర్క్‌షాప్ ప్రారంభమైంది. తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ (ఆదివారం) ఆస్పత్రికి చేరుకుని వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన మెడికల్ రోబోటిక్ ఎక్విప్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఆయన పరిశీలించారు. వాటి వినియోగంపై నిపుణులను అడిగి తెలుసుకున్నారు.
వైద్య రంగంలో రోబోటిక్ సర్జరీ సేవలను మరింత విస్తృతం చేయడం, ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడంపై రాజనర్సింహ చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి రోబోటిక్ సర్జరీ వర్క్‌షాప్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కాగా, ఈ కార్యక్రమంలో డీఎంఈ డాక్టర్ వాణి, టిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్, డాక్టర్ బీరప్ప, డాక్టర్ విమల థామస్, డాక్టర్ సుధీర్ శ్రీవాత్సవ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్.. 50శాతం పెరిగిన బస్సు ఛార్జీలు!

హైదరాబాద్ :ఆర్టీసీ ప్రయాణికులు బిగ్ షాక్ తగిలింది.. వరుస పండగల సెలవుల నేపథ్యంలో బస్సు చార్జీలు భారీగా పెంచినట్టు తెలుస్తోంది. సాధారణ రోజులతో పోల్చుతే ప్రస్తుతం స్పెషల్ బస్సుల్లో ఛార్జీలు 50 శాతం అదనంగా వసూలు చేస్తోంది ఆర్టీసీ. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి విజయవాడ, ఖమ్మం, కరీంనగర్, సత్తుపల్లికి వెళ్లే స్పెషల్ బస్సుల్లో ఈ చార్జీలు అమల్లో ఉండనున్నట్టు ఆర్టీసీ పేర్కొంది. అలాగే డీలక్స్, సూపర్‌లగ్జరీ, రాజధాని బస్సుల్లో.. ఏసీ, ఆర్ నాన్ ఏసీ..



సర్వీస్‌ను బట్టి ఛార్జీలను వసూలు చేస్తోంది ఆర్టీసీ.ప్రస్తుతం పండుగ సీజన్‌లో నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వివిధ ప్రాంతాలకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతోన్నట్టు ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈ సర్వీసుల్లో ఛార్జీలను సవరిస్తున్నట్టు ఆర్టీసీ పేర్కొంది. 2003లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు (+ూ వీం. చీశీ. 16) ప్రకారం, ఈ సర్వీసుల ఛార్జీలను సవరించినట్టు పేర్కొంది. పండుగ సమయాల్లో నడిపే ప్రత్యేక బస్సులకు సాధారణ ఛార్జీల కంటే గరిష్టంగా 50 శాతం వరకు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్టు ఈ జీవోలో స్పష్టం చేసింది.

# తెలంగాణలో దంచికొడుతున్న వానలు.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

హైదరాబాద్ :తెలంగాణపై అల్పపీడన ప్రభావం.. రెండ్రోజులు వర్షాలే ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ గత 24 గంటల్లో పలుచోట్ల రికార్డుస్థాయి వర్షపాతం నమోదు ప్రాజెక్టులకు పెరుగుతున్న వరద నీరు.. అప్రమత్తమైన అధికారులు బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెల ంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస ్తున్నాయి. రానున్న రెండ్రోజులు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబా ద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వాతావరణ శాఖ అంచనా ప్రకారం.. ఆదివారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.



సోమవారం కూడా ఆదిలాబాద్, ఆసిఫాబాద్‌తో పాటు నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో వర్షాలు పడతాయని తెలిపింది. ఈ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని పేర్కొంది.గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనలో అత్యధికంగా 9.35 సెం.మీ., ఖమ్మం జిల్లా కారేపల్లిలో 6.5 సెం.మీ. వర్షం కురిసింది. మంచిర్యాల జిల్లా కన్నెపల్లిలో ఏకంగా 13.55 సెం.మీ. వర్షపాతం నమోదైనట్లు తెలంగాణ అభివృద్ధి ప్రణాళిక సంస్థ (టీజీడీపీఎస్) గణాంకాలు వెల్లడించాయి.ఈ వర్షాల కారణంగా ఉత్తర తెలంగాణలోని ప్రాజెక్టులకు వరద నీరు వచ్చి చేరుతోంది. ఆసిఫాబాద్ జిల్లాలోని వట్టివాగు, కుమరం భీం ప్రాజెక్టుల్లోకి 2,172 క్యూసెక్కుల వరద వస్తుండగా, అధికారులు 1,378 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో రైతులు, ఉండాలని అధికారులు సూచించారు. ఇక హైదరాబాద్ నగరంలో ఆకాశం మేఘావృతమై, తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..